హైదరాబాద్ వార్త





## రసరమ్యం భరతనాట్యం

రవీంద్రభారతి, డిసెంబరు 19 ప్రభాతవార్త : హరిహర ఫైన్ఆర్ట్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ప్రఖ్యాత నాట్యగురువు, కేంద్రసంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత పసుమర్తి రామలింగశాస్త్రి శిష్యురాలు సురకాంతి జ్యోతిక, జంగారెడ్డి కుమార్తె యామినిరెడ్డి భరతనాట్య ఆరంగేట్రం హాజరైన అశేష కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులకు రసరమ్యంతో నేత్రపర్వం కావించింది. ఇప్పటికే తన గురువు నాట్యప్రదర్శనల్లో వివిధ వేదికలపై అద్భుతం నర్తించి గొప్ప పేరుప్రఖ్యాతులు పొందింది. కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రీ పొందిన యామినిరెడ్డి భరతనాట్యంపట్ల ఎంతో మక్కువ, అమితాసక్తితో గురువు పి.రామలింగశ్రాస్తి వద్ద భరతనాట్యాన్ని సంపూర్ణంగా అభ్యసించి నేటి భరతనాట్య ప్రదర్శనలో ముందుగా విఘ్ననాయకుడు వినాయకుడి పుష్పాంజలి అంశంతో ప్రారంభించి అద్భుత శృతిలయ ముఖ హాస్తకవళికలతో పదవర్ణం, కీర్తన, అర్ధనారీశ్వర అష్టకం, జావళి, చివరిగా తిల్లానా అంశాలను కన్నులపండువగా ప్రదర్శించింది, గురువు పసుమర్తి రామలింగశాస్త్రి నట్టువాంగం, పద్మ ఆర్ శాస్త్రి, డి.శ్రీస్.వి.శాస్త్రిల గాత్రం, కె.రామగోపాలాచార్య మృదంగం, కె.ఉమావెంకటేశ్వర్లు వేణువు, ఆర్.దినకర్ వయోలిన్, వి.లక్ష్మణకుమార్ ఘట్టంతో అద్భుత వాద్యసహకారాన్ని అందించి యామినిరెడ్డి భరతనాట్య ప్రదర్శనను రక్తికట్టించారు.

# బెల్ట్ షాపులకు అడ్డుకట్టేది..?

**నగర బస్తీలు, శివారు కాలనీల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు**

**తెల్లవార్లు వరకు అధిక ధరలతో మద్యం అమ్మకాలు**

**నిత్యం నిషాలో మందుబాబులు**

**చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**



హైదరాబాద్, డిసెంబరు 19,ప్రభాతవార్త: మద్యం దుకాణాలు ,బార్ అండ్‌రెస్టారెంట్‌లు నిర్ణీత వ్యవధిలో మూత పడినా ..ఏటిఎం పద్ధతిలో మద్యపాన ప్రియులకు అందుబాటులో మద్యం లభ్యమవుతుంది. పగలు,రాత్రి తేడా లేకుండా మందుబాబులు నిత్యం నిషాలో తూగుతున్నారు. ఎక్కడపడితే అక్కడ అందుబాటులో బెల్ట్‌షాపులు వెలుస్తుండటంతో విక్రయాల జోరు హోరందుకుంది. మామూళ్లకు అలవాటు పడిన అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతున్నాయన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి.గ్రేటర్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో అక్రమవ్యాపారం జోరుగా సాగుతుంది. ఎక్కడచూసినా ఏకాలనీకి వెళ్ళినా బ్లాక్ అడ్డాలే దర్శనమిస్తున్నాయి. ఈఅడ్డాలు మినీ బార్లను తలపింపజేస్తున్నాయి. అర్థరాత్రి వరకు విక్రయాలు ..తెల్లవారేవరకు మందుబాబుల వీరంగాలు కొనసాగుతున్నాయని ఆయా కాలనీల మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క స్థానికంగా ఉన్న ఆయా వైన్స్‌ల పరిధిలో విక్రయిస్తున్న బ్లాక్ అడ్డాల విక్రయదారులు మద్యం అడ్డాల కోసం పోటీపడం విశేషం.మద్యం అక్రమ విక్రయాలు బాహాటంగానే జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు చూస్తున్నారే తప్పా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కిరాణం దుకాణాలు, మిల్క్ బూత్‌లు మద్యం అడ్డాలకు కేంద్రబిందువులుగా మారాయి. ఈ కేంద్రాల లోపల మద్యం ప్రియులకు అనుకూలంగా అన్ని సౌకర్యాలు (తినుబండారాలు) కల్పిండంతో దినదినం మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం బ్లాక్‌అడ్డాలను గమనిస్తే అది ఓ మినీ బార్‌లనే తలపింపజేస్తున్నాయి. ఈవిక్రయాలు ఉదయం మొదలుకొని వేకువజాము వరకు నిరవధికంగా కొనసాగుతున్నాయని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ వార్షిక ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ప్రధానంగా నిరుపేదలు ఉండే కాలనీల్లోనే ఈఅక్రమ బ్లాక్ అడ్డాలు అధికసంఖ్యలో వెలుస్తున్నాయి. సాయంత్రం అయ్యిందంటే మందుబాబులు పీకల దాక మద్యం సేవించి రోడ్లపై, గల్లీల్లో తూలుతూ వీరంగం సృష్టిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తీల్లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకుని రాత్రి పూట ఇంటికి తిరిగి వచ్చే యువతులు, మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని బస్తీవాసులు వాపోతున్నారు. అధికారుల వెంటనే స్పందించి బెల్ట్ షాపులై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈమధ్యకాలంలో ఎల్‌బినగర్ ప్రాంతంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో ఇదివరకు ఉన్నబెల్ట్‌షాపుకు దగ్గరలో మరో బెల్ట్‌షాపును ఏర్పాటు చేయడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీనికి పోలీసులే వచ్చి ఇద్దరికి సర్ధిచెప్పి ఒకరుఅమ్మే బ్రాండ్ మరొకరు అమ్మకూడదని చెప్పిమరీ సెటిల్‌చేసి వెళ్ళినట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులే దగ్గరుండి బెల్ట్‌షాపులను ప్రోత్సహిస్తుండటంతో ఎవరికి ఫిర్యాదు చేయాలని వాపోతున్నారు. కేవలం ఎన్‌టిఆర్ నగర్ మాత్రమే కాకుండా నగరంలో ఉన్న పలు బస్తీల్లో ఇలాంటి దందే కొనసాగుతుంది.

**మిల్క్ బూతులు, కిరాణ షాపుల్లోనే ఎక్కువ..** కుత్బుల్లాపూర్‌లో ఎక్కువగా మిల్క్‌బూత్‌లు, కిరాణదుకాణంలో అ క్రమంగా మద్యం విక్రయాలు జోరుగా సాగిస్తున్నారని పలువురు స్థానికులు తెలుపుతున్నారు. గుడి,బడి అనే తేడాలేకుండా బ్లాక్ అడ్డాలను ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యేకంగా సిట్టింగ్‌లను సైతం ఏర్పాటుచేస్తున్నారని తెలుపుతున్నారు. అంతేకాకుండా భగత్‌సింగ్‌నగర్, అంబేద్కర్‌నగర్,గిరినగర్, సుభాష్‌నగర్, షాపూర్‌నగర్, చంద్రగిరి నగర్,సూరారం కాలనీలలో వీధికో బ్లాక్ అడ్డాలను ఏర్పాటు చేసి అక్రమంగా మద్యంను విక్రయిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆయా కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఇచ్చుకో.. పుచ్చుకో.. పంచుకో..

**అవినీతిమయంగా కూకట్‌పల్లి జోన్ ఎస్ఈ కార్యాలయం ❑ డీఇలు, ఏఇల ఇష్టారాజ్యంగా వసూళ్ళు**




బాలానగర్ జోన్ ప్రతినిధి, డిసెంబరు 19 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి కూకట్‌పల్లి జోన్ సూపరిండెంటింగ్ ఇంజనీర్(ఎస్ఈ) కార్యాలయంతోపాటు 24, 25,26,27 కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, గాజుల రామారం, అల్వాల్ సర్కిళ్ళ డీఇ లు, ఏఇల కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. ఎస్ ఈ కార్యాలయం తోపాటు డీఇలు, ఏఇల కార్యాలయాల్లో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న కొందరు అధికారులకు ముడుపులు ఇస్తేనే ఫైళ్ళు ముందుకు కదులుతున్నాయి. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దృష్టి సారించకపోవడంతో తమకు అడ్డే లేదన్న ధీమాతో ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాల్లో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్న కొందరు అధికారులు తమ అవినీతి దందా యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. కొందరు ఉన్నతాధికారులు ఏఇలతో పాటు వర్క్ ఇన్స్‌పెక్టర్ల ద్వారా కాంట్రాక్టర్ల వద్ద వసూళ్ళ పర్వానికి దిగారనే ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టర్లను మామూళ్ళ కోసం పీడిస్తున్నారు. ఇక్కడ కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్న కొందరు అధికారులు ఇంజనీరింగ్ నియమ నిబంధనల్ని అమలు చేయకపోవడం వల్ల జిహెచ్ఎంసికి రూ.కోట్ల రూపాయల నష్టం వస్తోంది. రూ.లక్షలు ఖర్చుపెట్టి ప్రస్తుత పోస్టులోకి వచ్చిన సదరు అధికారులు జేబులు నింపుకోవడంలోనే ధ్యాస తప్ప అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాల విషయంలో దృష్టి సారించకుండా కాంట్రార్లు ఇచ్చే కమీషన్లకే పరిమితం కావడంతో రోడ్లు వేసిన కొన్ని నెలలకే కంకర, గుంతలు తేలి నామరూపాలు లేకుండా పోతున్నాయి. ప్రతి పనికీ ఓ ధరను ముందే సిద్ధం చేసి మరీ వసూళ్ళకు దిగుతున్నారు.జేబులు నింపుకోవడమే లక్ష్యంగా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారుల మూలంగా ఎంతో మంది కాంట్రాక్టర్లు నెలలతరబడి తమ బిల్లుల క్లియర్ కావడం కోసం పడిగాపులు కాస్తున్నారు. కారా ్యలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఎవరైనా మామూళ్ళను ఎందుకు ఇవ్వాలని ఉన్నతాధికారులు, కిందిస్థాయి అధికారులను అడిగితే తమ కుర్చీకోసం లక్షలు ఖర్చుపెట్టామని, మామూళ్ళను ఇవ్వక తప్పదని అంటున్నట్లు తెలిసింది. ముడుపులు ఇవ్వకపోతే పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లను ఏదో ఒక సాకుతో బిల్లులు నిలిపి ఇబ్బంది ఇబ్బందులు పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా అక్రమాలకు పాల్పడుతూ కొందరు ఇంజనీరింగ్ విభాగం అధికారులు అక్రమాలతో రూ.కోట్ల మేర అక్రమ ఆస్తులను కలిగి ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నత స్థానాల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగం అధికారులు కాంట్రాక్టర్ల పట్ల వేదింపుల ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయిన వారికి ఒక రూలు, కాని వారికి మరో రూలు అన్న చందంగా అధికారుల విధానాల వల్ల కాంట్రాక్టర్లు బిల్లుల కోసం కాళ్ళ చెప్పుల రిగేలా తిరిగినా నిబంధనల సాకుతో వేదింపులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు పర్సెంటేజీలు ఇవ్వాల్సి ఉండడంతో కాంట్రాక్టర్లు కూడా చేసేది ఏమిలేక అభివృద్ధిపనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారు. దీంతో వేసిన కొన్నాళ్ళకే రోడ్లు గుంతలమయంగా మారుతున్నాయి.

**ఏఇలు, వర్క్ ఇన్స్‌పెక్టర్లతో వసూళ్ళు.. రోడ్ల నాణ్యత ఎక్కడ.**

నాణ్యత ప్రమాణాలతో నిర్మించాల్సిన రోడ్లు అందుకు విరుద్ధంగా వేస్తుండడంతో వేసిన కొన్నాళ్ళకే గుంతలు తేలి కొందరు అధికారుల అవినీతిని ఎత్తిచూపుతున్నాయి. కొత్తగా నిర్మించిన రోడ్లు కొద్ది నెలల్లోనే పాడైపోయిన వీటిని చూస్తుంటే అక్రమాలు ఏ మేర జరుగుతునాయో అర్ధమవుతుంది. గ్రేటర్ నిధుల్ని ఇంజనీరింగ్ విభాగంలోని ఉన్నతాధికారులతోపాటు డీఇలు, ఏఇలు గుత్తేదారులు కుమ్మక్కై పెద్దఎత్తున దిగమింగుతున్నారనే ఆరోపణలు వెల్లువెతుతున్నాయి. కొందరు ఏఇలు, వర్క్‌ఇన్స్‌పెక్టర్లతో అధికారులు కాంట్రాక్టర్ల నుంచి పెద్దమొత్తంలో మామూళ్ళను వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వున్నాయి. కమీషన్లు భారీ ఎత్తున ముడుతుండడంతో కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేసినా పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. విజిలెన్స్ అధికారులు విచారణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏ రోడ్లను చూసినా గతుకులతో నిండి గుంతలమయంగా మారి కంకరతో దర్శనమిస్తున్నాయి. ఇలాంటి రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే కొత్త రోడ్లతోపాటు వాటి మరమ్మతుల కోసం ఏటా రూ.కోట్ల రూపాయల్ని కేటాయిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో వెచ్చించినా ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. ఆయా ప్రాంతాల్లో ప్రతి యేటా జనాభా పెరుతూ ఉంది. వలసలు వచ్చే వారి సంఖ్య పెరిగిపోతుంది. ఈ క్రమంలో వాహనాల రద్దీ కూడా పెరుగుతుంది. ఏదైనా రోడ్డు నిర్మాణం చేయాలంటే ఆప్రాంతంలో వాహనాల రద్దీకి అనుగుణంగా ప్రతిపాదనలు తయారు చేయాలి. ప్రతిపాదనల్లో కంకర ఎంత మందం, సిమెంట్ తదితర వాటిని ప్రత్యేకంగా రూపొందిచాల్సి ఉంటుంది. కంకరను కొందరు కాంట్రాక్టర్లు తమ ఇష్టం వచ్చిన విధంగా 10 ఎంఎం కంకరను వినియోగిస్తున్నట్లు తెలిసింది. సిమెంట్ సంగతి చెప్పాల్సిన అవసరం లేదు. రోడ్డు వేసే సమయంలో కంకర ఎంత మందంలో వాడుతున్నారు. సిమెంట్ ఎంత మేర వాడుతున్నారనే విషయంలో ఇంజనీర్లు దృష్టి పెట్టాలి. ఇవన్నీ నిబంధనలకే పరిమితం అయ్యాయి. ఈ విషయంలో డీఇలు, ఏఇలు పర్యవేక్షణను గాలికి వదిలేయడం వల్లే కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తమకు చిత్తం వచ్చిన విధంగా రోడ్లను వేసి చేతులు దులుపుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో మరో వైపు బాగున్న రోడ్లమీదనే అధికారుల గ్రీన్ సిగ్నల్‌తో మళ్ళీతారు వేసి బిల్లులు రాబట్టుకుంటున్న కాంట్రాక్టర్లు కంకరతేలి గుంతలు పడిన రోడ్లవైపు కన్నెత్తి చూడడంలేదు. పెద్దగా లాభం రాదన్న ఆలోచనతో ఈ అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొత్తగా వేస్తున్న రోడ్లను తనిఖీ చేసి నాణ్యత పాటించేలా కాంట్రాక్టర్లపై నిఘా ఉండేలా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. లేదంటే ఏడాదికో మారు కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ గుంతల రోడ్లను చోద్యం చూడాల్సిన దుస్థితి దాపురిస్తుంది. ఇలాంటి రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలను పణంగా పెట్టి ముందుకు సాగాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గుంతల రోడ్ల కారణంగా వాహనాలు త్వరగా పాడైపోవడమే కాకుండా తీవ్రమైన దుమ్ము,దూళితో వాహనదారుల ఆరోగ్యం పాడవుతోంది. అంతేకాదు నడుము, మెడలకు సంబంధించిన వ్యాధులు ఎక్కువవుతున్నాయి. కనీసం పదేళ్ళపాటు నడవాల్సిన వాహనాలు రెండు, మూడేళ్ళకే పాడవుతున్నాయి. కొత్త రోడ్ల ఏర్పాటుతోపాటు నిర్వహణ కోసం కోట్లు ఖర్చుచేస్తున్నా ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. చాలా వరకు వేసిన రోడ్లలో ఏ ఒక్క రహదారిలో కూడా నాణ్యత పాటించడం లేదంటే పరిస్థితి ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు. ఇక నాణ్యతను పరిశీలించాల్సిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాణ్యత గల రోడ్లు ఎక్కడ కనిపించడంలేదు.

## బస్తీ దవాఖానాలలో మెరుగైన వైద్యం : మంత్రి హరీష్‌రావు

**మణికొండలో బస్తీ దవాఖానా ప్రారంభం**


మణికొండ మున్సిపాలిటీలో "బస్తీ దవాఖానా" ప్రారంభోత్సంలో పాల్గొన్న ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావ్, స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లు

నార్సింగి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్యంను అందించేందుకు బస్తీ దవాఖానాలను ప్రారంభిస్తున్నామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావ్ పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీలో "బస్తీ దవాఖానా"ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డిలతో కలిసి మంత్రి ప్రారంభించారు. దవాఖానలోని అన్ని గదులు తిరిగి, సామాగ్రి, బెడ్లు అన్నింటిని పరిశీలించారు. చైర్మన్ నరేందర్ తన బీపీని చెక్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావ్ మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరం దినదినాభివృద్ధి చెందుతుందని, ఏటా లక్షలాది మంది ప్రజలు నగరానికి వలస వచ్చి జీవిస్తున్నారని తెలిపారు. దీంతో ఏటేటా జనాభా దామాషా ప్రకారం మౌళిక వసతులను పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మణికొండలో భవన నిర్మాణ కార్మికులు అధికంగా జీవిస్తున్నారని, వీరికి ఈ బస్తీ దవాఖానాలో అందే వైద్య సేవలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఈ బస్తీ దవాఖానాల ఏర్పాటు వలన అత్యవసర సేవలు సత్వరమే అందించబడుతాయని, అలాగే పెద్ద ఆసుపత్రులపై లోడ్ తగ్గుతుందన్నారు. అన్ని రకాల రోగాలకు సంబంధించిన స్కానింగ్‌లు, ఎక్స్‌రేలు, టెస్టులు చేసేందుకు ఈ బస్తీ దవాఖానాలలోనే వసతులు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు ధూళిపాల సీతారాందాస్, మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు బుద్ధోలు శ్రీరాములు, కౌన్సిలర్లు కావ్యశ్రీరాములు, వసంత్ చౌహాన్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, నాయకులు యాలాల నరేష్, ఏర్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

**ఉస్మానియా విశ్వ విద్యాలయం వి.సి.ప్రొఫెసర్ రవీందర్**



ప్రసంగిస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం వి.సి.డాక్టర్.రవీందర్

చార్మినార్, డిసెంబరు 19 ప్రభాతవార్త : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాల్చిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని,విద్యార్థులు కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్.డాక్టర్ రవీందర్ అన్నారు.పాతబస్తీ దూద్‌బౌలిలో సోమవారం జరిగిన బాపు సేవాశ్రమం 75వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపు సేవా శ్రమం ద్వారా పాతబస్తీలోని విద్యార్థు లకు విద్యను అందిస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు.ఎంతో మేధావులను అందించిన ఉస్మానియా యూనివర్శిటికి గొప్ప చరిత్ర ఉందని,విశ్వ విద్యాలయం పరిధిలో 750 డిగ్రీ కళాశాలలో మూడు లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని,గత సంవత్సరం ఉస్మానియా విశ్వ విద్యాలయం 105 వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని ఆయన తెలియజేశారు. వందే మాతరం ఉద్యమం ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ప్రారంభమైందని,ఉద్యమాలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా మారిందని ఆయన తెలిపారు. విద్యలో ప్రతిభ కనపరిచన కస్తూరిబా బాలికల హైస్కూల్,బాపు పబ్లిక్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు.బాపు సేవాశ్రమం అధ్యక్షులు అశోక్ యాదవ్ ఉస్మానియా యూనివర్శిటి వి.సి.డాక్టర్ రవీందర్‌ను శాలువ కప్పి సన్మానించారు.బాపు సేవాశ్రమం అధ్యక్షులు సి.అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడు తూ బాపు సేవాశ్రమం ద్వారా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని,పేద విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎ ప్రతినిధులు కె.బాలక్రిష్ణ,జి.రామారావు,కె.నాగేశ్వ రరావు, విజయ్ పాల్ పాండేతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుట్టివెల్లోటి ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.12 కోట్లు నిధులు మంజూరు : పద్మారావు గౌడ్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

కంటోన్మెంట్, డిసెంబర్ 19 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నడి ఒడ్డులో ఉన్న కుట్టి వెలో ్లటి ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి 12 కోట్ల రూపాయల వ్యయంతో అన్ని హంగుళతో నిర్మించేందుకు నిధులు మంజూరైనట్లు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావ్ గౌడ్ తెలిపారు. సోమవారం నసికింద్రాబాద్ కా ్యంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల నసమావేశంలో అయన మాట్లాడుతూ నసీతాఫల్ మండిలో ఉన్న హర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పూర్తిగా శిథిలావస్థలోకి చేరడం వల్ల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ ఆసుపత్రిలో 200 మంది రోగులు వైద్య సేవలు చేయించుకునేందుకు వస్తారన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సేవలు అందించేందుకు అన్ని హంగుళతో ఆధునాత పరికరాలతో 900 గజాల విస్తీర్ణంలో 3 అంతస్థుల భవనం నిర్మించేందుకు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువ నేతలు కిషోర్ కు మార్, కిరణ్ కుమార్, రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఉంది

**టియఎస్‌జెన్‌కో, టిఎస్ ట్రాన్స్‌కో చైర్మన్ మానేజింగ్ డైరెక్టర్ దేవులపల్లి ప్రభాకర్‌రావు**


జిటియస్ కాలనీ వద్ద ఇంజనీర్స్ అసోసియేషన్ భవనానికి భూమి పూజలో పాల్గొన్న టియస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో చైర్మన్ మానేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్‌రావు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త : విద్యుత్ సంస్థల ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఉందని సంస్థలకు వారే మూల స్థంబాలని టియస్‌జెన్‌కో, టియస్ ట్రాన్స్‌కో చైర్మన్ మానేజింగ్ డైరెక్టర్ దేవుల పల్లి ప్రభాకర్‌రావు ఉద్ఘాటించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఘననీయంగా పెరిగిందని గుర్తుచేశారు. ఎర్రగడ్డ జిటియస్ కాలనీలోని టియస్‌జెన్‌కో ఆడిటోరియంలో ఏయి అసోసియేషన్ రూపొందించిన పవర్‌పిల్లర్స్ 2023 డైరీని సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే న్యాయమైన విద్యుత్ అందించడం మూలంగానే హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారని పేర్కొన్నారు. సిఎం కేసీఆర్ మంత్రి జగదీష్‌రెడ్డిలు విద్యుత్ ఉత్పత్తి ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. 2023 సంవత్సరాన్ని చాలెంజ్‌గా తీసుకోవాలని రాబోయే సంవత్సరంలో కేంద్ర సంస్కరణల పేరుతో ప్రైవేటు పరం చేసే అవకాశం ఉందని సంస్థ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పిఆర్‌సి కొత్త పోస్టుల భర్తీలపై త్వరలోనే సిఎం కేసీఆర్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టంచేశారు. సంస్థలో కష్టపడి పనిచేసే వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని ఉద్యోగాన్ని బాధ్యతగా భావించాలని సూచించారు. టిఎస్ ఎస్‌పిడి సియల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జి రఘుమారెడ్డి మాట్లాడుతూ యువ ఇంజనీర్లను చూస్తుంటే మాకు పాత రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు. విద్యుత్ బకాయిలు చౌర్యంపై ఇంజనీర్ల ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. ఉద్యోగులు సమిష్టిగా పనిచేస్తే విజయవశాలు ఎక్కువగా ఉంటాయని గుర్తుచేశారు. అంతకు ముందు ఇంజనీర్స్ అసోసియేషన్ భవన్‌కు టిఎస్‌యన్‌జెన్‌కో ట్రాన్స్‌కో చైర్మన్ మానేజింగ్ డైరెక్టర్ దేవుల పల్లి ప్రభార్‌రావు భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో టియస్‌యస్‌పిడి సియల్ చైర్మన్, మానేజింగ్ డైరెక్టర్ రఘుమారెడ్డి , డైరెక్టర్ ఏ గోపాల్‌రావు, జాయింట్ మానేజింగ్ డైరెక్టర్ శ్రీనువాసరావు, అధ్యక్షులు పివిబి వేణుగోపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ కుమారస్వామి, ప్రధానకార్యదర్శి ఎమ్ అనీల్‌కుమార్, అడిషనల్ జనరల్ సెక్రటరీ టి. రాజశేఖర్, పబ్లిసిటి సెక్రటరీ విజయకుమార్ రెడ్డి, లీగల్ సెక్రటరీ శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## దార్శనికతకు దారి చూపేది పుస్తకాలే : జూలూరు గౌరీ శంకర్


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న గౌరీశంకర్ ,చంద్రమోహన్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 19,ప్రభాత వార్త: శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా పుస్తక ప్రాముఖ్యత తగ్గలేదని, పుస్తకం ఒక తల్లిపాత్ర పోషిస్తుందని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్షరాసత్య పెరుగుతున్నా కొద్ది పుస్తకపఠనం పెరుగు తుందని అన్నారు. రాబోయే తరానికి ఒక దార్శనికతను అందించేవి పుస్తకాలేనని చెప్పారు. అందులో భాగం గానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జ్ఞాన తెలం గాణ లక్ష్యంగా సిఎం కెసిఆర్ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ కోసం తెలంగాణ కళాభారతి గ్రౌండ్‌ని ఉచితంగా ఇస్తున్నారని గుర్తుచేశారు. పుస్తక ప్రదర్శన 10లక్షల మంది సందర్శించడం పుస్తక పఠనం ప్రాముఖ్యత తెలియజేస్తుం దన్నారు. పుస్తక ప్రదర్శనలో మన ముఖ్యమంత్రి స్టాల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. పుస్తక ప్రదర్శన ప్రారంభం మున్సిపల్‌శాఖ మంత్రి కెటిఆర్, సాంస్కృతిక ,క్రీడల మంత్రి శ్రీనివాస్‌గౌడ్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరువుతారని వారితోపాటు అన్ని పత్రికల ఎడిటర్లను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈసమావేశంలో బుక్‌ఫెయిర్ సొసైటీ కార్యదర్శి సృతి కాంత్ భారతి, వైస్ చైర్మన్ కోయా చంద్రమోహన్, కోశాధికారి రాజేశ్వర్‌రావు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## రాజ్యాధికారం కోసం బలహీనవర్గాలంతా ఏకంకావాలి : ఎమ్మెల్యే ఈటెల రాజేందర్


మాజీ మేయర్ కొరవి క్రిష్ణ స్వామి వర్ధంతిలో మాట్లాడుతున్న ఈటెల రాజేందర్

కంటోన్మెంట్, డిసెంబర్ 19 ప్రభాతవార్త: సామాజిక న్యాయం కోసం బలహీనవర్గాలన్ని ఏకం కావాలని ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, జి.సాయన్న, ఐపిఎస్ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, తెలంగాణ జనసమితి నేత కోదండరామ్‌లు పిలుపునిచ్చారు. గ్రేటర్ మాజీ మేయర్ కొరవి క్రిష్ణ స్వామి వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. క్రిష్ణస్వామి సేవా సమితి అధ్యక్షులు పిట్ల నాగేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమ్అగ్ని పార్టీ రాష్ట్ర నాయకురాలు ఇందిర శోభన్, హై కోర్టు న్యాయవాధులు నాగుల శ్రీనివాఎస్ యాదవ్, జగన్ మోహన్ ముదిరాజ్, మాజీ కో-అప్సన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, రాపోలు మాధురి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావును కలిసిన మాజీ యుపి సిఎం అమ్మర్ రజ్వీ



చార్మినార్, డిసెంబరు 19 ప్రభాతవార్త : మాజీ ఎపి ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావును సోమవారం ఆయన నివాసంలో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన మాజీ యాక్టింగ్ ముఖ్యమంత్రి డాక్టర్ అమ్మర్ రిజ్వీ కలిశారు.మాజీ ఎపి ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావు మాజీ యుపి యాక్టింగ్ సిఎం డాక్టర్ అమ్మర్ రజ్వీని శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ పాల్గొన్నారు.

# ఉప్పల్ చౌరస్తాలో శరవేగంగా స్కైవాక్ నిర్మాణ పనులు..!
# రూ.37 కోట్లతో పనులు : మరో నెల రోజుల్లో పూర్తి


ఉప్పల్ చౌరస్తాలో జరుగుతున్న స్కై వాక్ బ్రిడ్జి నిర్మాణ పనుల దృశ్యం


ఉప్పల్ చౌరస్తాలో నిరిస్తున్న స్కైవాక్ దృశ్యం

**ఉప్పల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** ఉప్పల్ చౌరస్తాలో అధునాతన హంగులతో నిర్మిస్తున్న స్కైవాక్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. సుమారు రూ.37 కోట్ల వ్యయంతో హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ స్కైవాక్ నిర్మాణంతో ఉప్పల్‌చౌరస్తాలో ఇక నుంచి పాదచారులకు ట్రాఫిక్ చిక్కులు తప్పనున్నాయి. ఏడాది క్రితం ప్రారంభించిన స్కై వాక్ బ్రిడ్జి పనులు ఉప్పల్ మెట్రో స్టేషన్ నుంచి అనుసంధానం చేస్తూ వరంగల్, రామంతాపూర్ రహదారులను కలుపుతూ నిర్మిస్తున్నారు. సుమారు 660 మీటర్ల ఉన్న స్కైవాక్ బ్రిడ్జి చుట్టూ నాలుగు వైపులా పాదచారులు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉప్పల్ మెట్రో స్టేషన్ నుంచి నాలుగు వైపులా ఉన్న రోడ్ల వైపు నేరుగా వెళ్లేందుకు ఈ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. ఇప్పటికే స్కైవాక్ నిర్మాణం కోసం పలు చోట్ల ఫిల్లర్లు నిర్మించారు. నాగోల్ వైపు బ్రిడ్జి నిర్మాణ పనులు చివరిదశకు చేరుకున్నాయి. వరంగల్, హబ్సిగూడ నుంచి వచ్చే దారిలో ప్రధాన ఫిల్లర్ల పనులు సాగుతున్నాయి. స్కైవాక్ నిర్మాణంతో ఉప్పల్ చౌరస్తా రూపురేఖలు మారిపోనున్నాయి. స్కైవాక్ పూర్తయిన తర్వాత పాదచారులు ఎక్కడపడితే అక్కడ రోడ్డు దాటకుంటా ఒకే దగ్గర నుంచి బయటికి వచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గుతాయని అధికారులు పేర్కొంటున్నారు. ఉప్పల్ చౌరస్తాలో ఇప్పటికే థీమ్ పార్కు, మరో వైపు స్కైవాక్, రింగ్‌రోడ్ పార్కు తదితర నిర్మాణాలతో చౌరస్తాలో రూపురేఖలు మారిపోతాయని పలువురు పేర్కొంటున్నారు. సిఎం కెసిఆర్, మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని స్కైవాక్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

## సమన్వయంతో అధికారులు పని చేయాలి : చైర్ పర్సన్ అనురాధ


సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ అనురాధ తదితరులు

**తుర్కయంజాల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడ వార్డు కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గ సమావేశం జరిగింది. చైర్‌పర్సన్ అనురాధరాంరెడ్డి, కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. హెచ్ఎండబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఈఈఎస్ఎల్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీటిపైప్‌లైన్ల మరమ్మతు వెంటనే చేపట్టి, వచ్చే వేసవిలో సమస్యలు తలెత్తకుండా చూడాలని హెచ్ఎండబ్ల్యూఎస్ సీజీఎం అమరేందర్‌రెడ్డి, జీఎం శ్రీధర్‌కు సూచించారు. విద్యుత్ స్తంభాలు, తీగల మరమ్మతులు చేపట్టాలని ఈఈఎస్ఎల్ కాంట్రాక్టర్ రెహమాన్‌కు తెలిపారు. కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని రెవెన్యూ ఆర్ఐ భిక్షపతికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, టిపిసిసి సభ్యులు కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు సిద్ధల జ్యోతి జంగయ్య, బండారి బాలరాజ్, కంబాలపల్లి ధనరాజ్, కుంట ఉదయశ్రీగోపాల్‌రెడ్డి, కదారి శ్రీలత అనిల్, గుండా భాగ్యమ్మ ధనరాజ్, పుల్లగుర్రం కీర్తనవిజయానంద్‌రెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, తాళ్లపల్లి సంగీతమోహన్‌గుప్తా, నక్క శివలింగంగౌడ్, కొంద్రు మల్లేష్, ఈఈఎస్ఎల్ కాంట్రాక్టర్ రెహమాన్, రెవెన్యూ ఆర్ఐ భిక్షపతి, మున్సిపల్ ఏఈ గుణాకర్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ దర్గాలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు


దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి, మధుసూధన్‌రెడ్డి

**ఉప్పల్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** చిలుకానగర్‌లోని దర్గా హజరత్ జిందాషా మదర్ దర్గాలో ఆదివారం సాయంత్రం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నేత గుడి మధుసూధన్‌రెడ్డి, గడ్డం రవికుమార్, జెల్లి మోహన్, గడ్డం పాపిరెడ్డి తదితరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లోని దర్గా అభివృద్ధికి ఇస్మాయిల్‌చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు దర్గా ఉత్సవాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నేతలు రవీందర్‌రెడ్డి, సూరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ ఐద్వా మహాసభలను విజయవంతం చేయండి


ఐద్వా నాయకురాలు సుశీలగోపాలన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఐద్వా మహిళా నేత ఎం. వినోద తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** ఐద్వా నాయకురాలు సుశీల గోపాలన్ 21వ వర్ధంతి వేడుకలు సోమవారం ఉప్పల్‌లోని చాకలి ఐలమ్మ ట్రస్ట్ భవనంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎం.వినోద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని, మహిళల సమస్యలపై ఐద్వా పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వాలు మహిళల రక్షణకు చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జరిగే ఐద్వా 13వ మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. యువతకు విద్య, వైద్యం అందుబాటులో ఉపాధి ఉద్యోగాలు కల్పించి వారికి చేయూత అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం నేతలు ఎన్.పద్మ, గాయత్రి, మోహార్ లక్ష్మి, రాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## శాంతికుమార్, భిక్షపతికి సన్మానం


శాంతికుమార్, భిక్షపతిలను సన్మానిస్తున్న సిబ్బంది

**వనస్థలిపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైంది. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ విచ్చేసి, ఎన్నికల అధికారి సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేసే నూకం బిక్షపతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, వెల్‌నెస్ సెంటర్‌లో వైద్యులుగా పని చేసే గందం శాంతికుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సోమవారం ఏరియా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది శాంతికుమార్, భిక్షపతిలకు సన్మానించారు.

## ఓల్డ్ మలక్‌పేట డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు : సైపుద్దీన్ షఫీ


డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న షఫీ

**మలక్‌పేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** ఓల్డ్ మలక్‌పేటలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు డివిజన్ ఎంఐఎం నాయకుడు సైపుద్దీన్ షఫీ పేర్కొన్నారు. డివిజన్‌లోని రాణిబాగ్‌లో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులు, 11 కెవిఏ కేబుల్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులోఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## సౌభాగ్యనగర్ పార్కు ప్రహరీ నిర్మాణానికి కృషి : లచ్చిరెడ్డి


పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** డివిజన్‌లోని కాలనీలలో పార్కుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సౌభాగ్యనగర్ పార్కు స్థలానికి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు చేసిన విన్నపంమేరకు కార్పొరేటర్ లచ్చిరెడ్డి సోమవారం డిఇ దామోదర్ రావుతో కలిసి కాలనీలలో పార్కు స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలోని పార్కు లస్థలాలు కబ్జాకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత సంక్షేమ సంఘం నాయకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ముదుపు సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు ఆంజనేయులు, నందకిషోర్, విల్సన్‌రావు, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31వరకు శ్రేష్ఠ శ్రీ కమల ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

**మలక్‌పేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** దిల్‌సుక్‌నగర్‌లో శ్రేష్ఠ శ్రీ కమల ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ విభాగాలలో ఈ నెల 31వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ వినయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శివరాజ్‌రెడ్డి, ఆర్థోపెడిక్ వైద్యుడు కిషోర్‌లు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. అదే విధంగా అన్ని రకాల వైద్య పరీక్షలపై 25 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభమయ్యేలా చూడాలి


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శంకర్

**సరూర్‌నగర్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ నుండి గుర్రంగూడ వరకు మంజూరైన రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభంలో జాప్యం జరుగుతున్నందున వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, గుర్రంగూడ 6వ డివిజన్ కార్పొరేటర్ దడిగ శంకర్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన మంత్రిని కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రోడ్డు నిర్మాణం కోసం చేసిన విజ్ఞప్తికి స్పందించి అల్మాస్‌గూడ శివాలయం నుండి గుర్రంగూడ ప్రభుత్వ పాఠశాలవరకు రూ.3కోట్ల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేశారని గుర్తు చేశారు. అయితే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తి అయినా గుత్తేదారుల సమస్య కారణంగా రోడ్డు నిర్మాణంలో ఆలస్యం అవుతున్నదని అధికారులు పేర్కొన్నారని శంకర్ మంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు వెంటనే స్పందించిన రోడ్డు నిర్మాణపు పనులు త్వరలో ప్రారంభమయ్యేలా చూడాలని మంత్రిని కోరారు.

## దోమల నివారణకు చర్యలు: శ్వేత


ఎంటమాలజి సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి పర్యటించారు. చెరువులోని గుర్రపు డెక్క, చెత్త కారణంగా దోమలు విపరీతంగా పెరిగిపోయి ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఎంటమాలజి అధికారులతో కలిసి చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. చెత్త తొలగింపును పర్యవేక్షించిన అనంతరం దోమల నివారణకు ఉపయోగించే ఆయిల్‌బాల్స్‌ను చెరువులోవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎఇ భారతి, సూపర్‌వైజర్లు నరేందర్, మహేష్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## బేతేలు చర్చిలో క్రిస్మస్ కానుకల పంపిణీ


క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బలాల, పద్మారావు

**సైదాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** సైదాబాద్ కాలనీలోని బేతేలు ఆరాధన మందిరములో జరిగిన కార్యక్రమంలో మలక్‌పేట ఎమ్మెల్యే బలాల, ప్రార్థనా మందిరం అధ్యక్షుడు డాక్టర్ కె.ఆర్.పద్మారావులు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ మానవాళికి శాంతి సందేశాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

## మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అబ్రార్ తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** అజంపుర డివిజన్‌లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని డివిజన్ ఎంఐఎంనాయకుడు అబ్రార్ పేర్కొన్నారు. డివిజన్‌లోని మూసానగర్‌లో రూ. 20లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం ఎమ్మెల్యే అహ్మద్ బలాల దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి రూ. 20లక్షలను నిర్మాణపనులకు కోసం మంజూరు చేయించారు. అదే విధంగా త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు మూసానగర్‌లో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ బిజెపి కార్పొరేటర్ల ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు


అందెల సమక్షంలో బిజెపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్‌కు చెందిన బిజెపి కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనితారాణి ప్రభాకర్, మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరిల ఆధ్వర్యంలో వివిధ పార్టీలనుండి పలువురు బిజెపిలో చేరారు. సోమవారం నాదర్‌గుల్‌లోని మహేశ్వరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బొక్క వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్, సుశీల్, సాయి, చరణ్, నరేష్ తదితరులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అందెల వారికి కాషాయ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో సమస్యల తాండవం: కాంగ్రెస్


కళాశాల ముందు ధర్నా చేస్తున్న రామ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ కళాశాలలో సమస్యలు తాండవిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్ రెడ్డి రామ్ రెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సరూర్‌నగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు, సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారని విద్యాశాఖమంత్రి ఫెయిల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కళాశాలముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా తన నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేసే దిశగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని చేస్తున్న ప్రకటనలు నీటి మూటలుగా మారాయని పేర్కొన్నారు. కేజీ టు పీజీ విద్య అమలులో ఫెయిల్ అయిందన్నారు. విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలేని మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, సంకేపల్లీ సుదీర్ రెడ్డి, ధనరాజ్ గౌడ్ జైపాల్ రెడ్డి, ఇమ్రాన్ అలీ,నాగరాజు, సూర్యపాల్ పాల్గొన్నారు.

# రామంతాపూర్ భగాయత్ సమస్య పరిష్కారం : రాగిడి


స్వీట్లు పంచి సంబరాలు చేసుకుంటున్న లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** రామంతాపూర్ భగాయత్‌లో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న డీనోటిపై సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రామంతాపూర్ కెసిఆర్‌నగర్‌లో స్థానికులతో కలిసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్థానికుల సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం చేసినట్లు తెలిపారు. 95 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తిరిగి 2020లో జివో నెం.194 ద్వారా డీనోటిపై చేశారని తెలిపారు. దీనిపై స్థానికులు తన దృష్టికి తీసుకుని రావడంతో స్పందించి జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌లతో చర్చించి జీవో అమలుకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కాలనీలో ఇక నుంచి ఇళ్లు కట్టుకున్నా ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి. రఫీక్, నాయకులు ఆవులగడ్డ శ్రీనివాస్‌యాదవ్, కంది శ్రవణ్‌రెడ్డి, మంజుల, కాలనీ సంఘం నేతలు ఎం.డి.జహంగీర్, ఎస్‌కె బాబా, సత్తార్, మునీర్, ప్రదీప్, మజర్, ఎం.డి.అన్వర్, ఎండి.మెయినుద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవ, గణేష్‌నాయక్, సంజయ్‌జైన్, వంజరి సంతోష్, మురళీ, నరేష్, సాయిగౌడ్, రాజు, చందు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తో నవశకానికి నాంది : హబీబ్


హోంమంత్రి మహమూద్ అలీని సన్మానిస్తున్న హబీబ్

**మలక్‌పేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి నవశకానికి నాంది పలుకుతుందని చావుని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హయ్యత్ హుస్సేన్ హబీబ్ పేర్కొన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ ఆవిష్కారానికి తరలివెళ్లి నగరానికి విచ్చేసిన రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దేశ రాజకీయాలలో బిఆర్ఎస్ మహాశక్తిగా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో లాయఖ్ అలీ, మహ్మద్ అజీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు


మినీ క్రిస్మస్ వేడుకల్లో కౌన్సిలర్లు

**హయత్‌నగర్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 4వ వార్డుపరిధిలోని బైబిల్ మిషన్ చర్చితో పాటు లక్ష్మారెడ్డి పాలెంలోని రాక్‌చర్చ్‌లో సెమీక్రిస్మస్ వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్లు వద్దేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి, సిద్ధంకి కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ క్రైస్తవులంతా క్రిస్మస్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కోశారు. కార్యక్రమంలో నాయకులు బొర్ర సురేష్, పొడిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మలక్‌పేట హరిహర క్షేత్రంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

**మలక్‌పేట, డిసెంబరు 19 ప్రభాతవార్త :** మలక్‌పేట పల్టాన్‌లోని శ్రీ హరిహరక్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయని ఆలయ ఛైర్మన్ సూగూరు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజు ఆరాధన అలంకారం, ధనుర్మాస అర్చనలు, నివేదన, సాయంత్రం తిరుప్పావై ప్రబంధ సేవాకాలము, మంగళ శాసనము, పాశుర విన్నపము, తీర్థప్రసాద గోష్టి జరుగుతుందని వివరించారు. జనవరి 2వ తేదీన వెంకటేశ్వరస్వామి అభిషేకం, వైకుంఠ ద్వారదర్శనం, 11వ తేదీన ధర్మకుడారై పాశురం, గోదాదేవికి నిరాటోత్సవం, 108 గంగాళాల అక్కాల పడిశల్ ప్రసాద నివేదన, 14వతేదీన శ్రీ గోదాకళ్యాణం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, కాసుల చంద్రశేఖరశర్మ, ఇఒ రంగాచారి, సభ్యులు శెట్టి విజయ్‌కుమార్, ముత్యాల అశోక్‌కుమార్, సరాపు శ్రీహరి, వనం సత్యేందర్, రొడ్డ రమేష్, రేణుఅగర్వాల్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, డిసెంబరు 19 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ దొంతుల శ్రీనివాస్ తెలిపారు. 11 కెవి ఐడిఏ ఉప్పల్ పీడర్ పరిధిలో వార్షిక నిర్వహణ కార్యక్రమంలో భాగంగా సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేపడుతున్నామని, ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 4 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ఐడిఏ ఉప్పల్, ఎల్ఎన్‌నగర్, గ్రీన్‌హిల్స్‌కాలనీ, ఎల్ఎన్ నగర్-2, దేవేందర్‌నగర్, కేంద్రీయ విద్యాలయం, శిల్పారామం తదితర ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 4గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

## వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ డైరెక్టర్‌గా చంద్రమౌళిగుప్త


చంద్రమౌళిగుప్తను సన్మానిస్తున్న విసిఐ ప్రతినిధులు

**వనస్థలిపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ డైరెక్టర్‌గా మర్యాల చంద్రమౌళిగుప్త నియమితులయ్యారు. వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో 2023 సంవత్సరానికి నూతనంగా ఎన్నికైె అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి చంద్రమౌళిగుప్తచే ప్రమాణ స్వీకారం చేయించారు. గతంలో జిల్లా గవర్నర్‌గా వాసవి క్లబ్‌కు చేసిన సేవలకు డైరెక్టర్‌గా నియమించారు. అదే విధంగా 2022 జిల్లా గవర్నర్‌గా చేసిన సేవలకు విసిఐ 2022 అధ్యక్షుడు పాత సుదర్శన్ చేతులమీదుగా హాస్పిటాలిటీ అవార్డుతో బెస్ట్ గవర్నర్ అవార్డును ఇస్తూ సిల్వర్, గోల్డ్ మెడల్స్‌ను అందజేశారు.

## ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు మద్దతుగా రాఘవేందర్‌రెడ్డి ఆందోళన



రాఘవేందర్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న మీర్‌పేట్ పోలీసులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ అర్హత పరీక్షలో అభ్యర్థులకు లాంగ్ జంప్ దూరం పెంచడం దారుణమని మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల అభ్యర్థులకు మద్దతుగా సోమవారం ఆయన అల్మాస్‌గూడలో ఆందోళన నిర్వహించారు. ఈ నేపథ్యంలో మీర్‌పేట్ పోలీసులు ఆయనను అరెస్టు చేసి పిఎస్‌కు తరలించారు. అనంతరం స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు లాంగ్ జంప్ దూరం పెంచడం వల్ల చాలా మంది డిస్క్వాలిఫై అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సమస్యలు పట్టించుకోని మంత్రి రాజీనామా చేయాలి : శ్రీవాణి


కళాశాల ముందు ధర్నా చేస్తున్న శ్రీవాణి తదితరులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ కళాశాలలో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెంటనే రాజీనామా చేయాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ కుమార్ డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు లేకపోవడంతో సోమవారం కార్పొరేటర్ విద్యార్థులతో కలిసి కళాశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి నియోజకవర్గంలో బాలికలు మూత్రం వస్తుందని భయంతో క్లాసులో టాబ్లెట్ వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇలాంటి దుస్థితి రావడం దౌర్భాగ్యం అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదిడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.